# అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

ఇంద్రవెల్లి, నవంబర్18 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని చిచ్ధరి ఖానాపూర్ రోడ్డు పక్కన అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న తగ్రేఇందల్ షాపుపై శనివారం సాయంత్రం పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు కలిసి దాడులు నిర్వహించారు. రూ.24,200 విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 18 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు అజయ్ వీ నాయక్, రాష్ట్ర పోలీస్ పరిశీలకుడు దీపక్ మిశ్రా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, ఎస్పీ డీ ఉదయ్‌కుమార్ రెడ్డి, అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పవార్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 25 మంది, బోథ్ నియోజకవర్గంలో 10 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే ఆదిలాబాద్ 2,40,326 ఓటర్లకు 290 పోలింగ్ కేంద్రాలు, బోథ్‌లో 2,08,048 మంది ఓటర్లకు 302 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అందులో 80 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 551, వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 214 మంది ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇండ్ల వద్దకే బృందాలను పంపించి ఓటింగ్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 10 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేయనున్నామని, ఇప్పటికే ఈవీఎంలు, పోలింగ్ సిబ్బంది కేటాయింపులకు సంబంధించిన ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. సువిధ యాప్‌లో దరఖాస్తులు, సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదులు, ఎంసీఎంసీ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సంబంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, రిట్నరింగ్ అధికారులు చాహత్ బాజ్‌పాయ్, స్రవంతి, అధికారులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌తో అనేక లాభాలు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 18 : స్విమ్మింగ్ వల్ల శరీరానికి అనేక లాభాలు చేకూరుతాయని జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి అన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి అండర్ 14, 17 సంవత్సరాల విభాగం బాలబాలికల స్విమ్మింగ్ ఎంపిక పోటీలకు ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంతారావ్, కొమ్ము కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ సభ్యులు


కండువా కప్పుతున్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

ఉట్నూర్, నవంబర్ 18 : కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్ఎస్‌యూఐ యూత్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం ఉట్నూర్ అంగడిబజార్‌లోని ఆచార్య జయశంకర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ సమక్షంలోఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు ఎండీ కలీం, టౌన్ ప్రెసిడెంట్ అబుజర్, నాయకులు అసద్, జావిద్, కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం, జడ్పీటీసీ చారులత, మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, నాయకులు సెడ్మాకి సీతారాం, పెందూర్ ప్రభాకర్, పుర్క బాపురావ్, కొమ్ము విజయ్, మర్సుకోల తిరుపతి, ఆశన్న, హరినాయక్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ల పరిశీలన

బోథ్, నవంబర్ 18 : బోథ్ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు గణేశ్ బాపురావ్ పాటిల్ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. బోథ్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వీటి వివరాలను ఆర్వో చాహత్ బాజ్‌పాయ్ వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


ఈవీఎం, వీవీ ప్యాట్ల వివరాలు పరిశీలిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు గణేశ్ బాపురావ్ పాటిల్

# పోలీసుల కవాతు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 18: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావ్ ఆధ్వర్యంలో 50 మంది ఆర్టీ స్పెషల్ పార్టీ సిబ్బందితో శనివారం కవాతు నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధానంగా కేఆర్‌కే కాలనీలో మొదలై పిట్టలవాడ, దోబీకాలనీ, కైలాస్‌నగర్ లాంటి ప్రధాన కూడల్లో ఓటు హక్కుపై ప్రాధాన్యత కల్పిస్తూ పోలీసుల కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుస్తుగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఈ నెల 30న ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మావల ఎస్ఔ విష్ణువర్ధన్, రిజర్వ్ ఎస్ఐ మహేందర్, క్యూఆర్టీ, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

### శ్యాంపూర్ గ్రామంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 18: మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని తెలిపారు. ఎన్నికల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సంఘటలను చోటు చేసుకున్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి, సిరికొండ, ఉట్నూర్ ఎస్ఐలు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌రూరల్: ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

# వరల్డ్ కప్ గెలవాలని హోమం


హోమంలో పాల్గొన్న విద్యార్థులు

భైంసా, నవంబర్, 18 : నిర్మల్ జిల్లా భైంసాలోని వికాస్ పాఠశాలలో వరల్డ్ కప్ ఫైనల్‌లో టీం ఇండియా విజయం సాధించాలని శనివారం హోమం నిర్వహించారు. విద్యార్థులు క్రికెటర్ల వేషధారణలో మాస్కులు ధరించి హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్, కరస్పాండెంట్ రవీందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఇంద్రవెల్లి, నవంబర్ 18 : సమాజంలో ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బజార్‌గల్లీలోని హనుమాన్ ఆలయంలో కార్తీక్ మాసం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కాకలహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, మాజీ ఎంపీపీ కనక తుకారాం, గ్రామస్తులు విశ్వనాథ్, దేవీదాస్, బాబుముండే, కేశవ్‌పటేల్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.


హారతి తీసుకుంటున్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE

★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

CHANGE OF NAME

★ I, DAVA SOBHA RANI (Old Name), R/o. Q.No. ND-11, Pragathi Colony, B-Zone, Ramakrishnapur, Mancherial-504 301. Changed My Name as DAVA SHOBHA RANI (New Name), W/o. Palivela Prasanna Kumar.
NT-313011

★ I, BHADRA SUPRIYA (Old Name), R/o. 4-308, Zafar Nagar, Mancherial-504 208. Changed My Name as BHADRA SHREYA (New Name), D/o. Bhadra Sujan Kumar.
NT-313011

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677